# చైనా ఆకతాయి వేషాలు - భారత్‌కు ఒక సవాలు

చరిత్ర పాఠం చెపుతూ ఒక ఉపాధ్యాయుడు విద్యార్థుల్ని ఇలా ప్రశ్నించాడు: "మన దేశం ఎప్పుడు స్వాతంత్రం పొందింది?

విద్యార్థులంతా ముక్తకంఠంతో సమాధానం చెప్పారు: ఆగస్టు 15, 1947.

"ఏ సమయంలో?" - ఉపాధ్యాయుడు అడిగాడు.

"అర్ధరాత్రి 12" - విద్యార్థుల సమాధానం.

అప్పుడు ఆ ఉపాధ్యాయుడు "సరే! మరి మన దేశం ఎప్పుడు స్వాతంత్ర్యం కోల్పోయింది?" అని అడిగాడు:

విద్యార్థులు అందరూ ఈ ప్రశ్నకి ఆశ్చర్యపోయారు, ఎవరూ మాట్లాడలేదు.

నిజమే. ఈనాటికీ ఇది అంతుచిక్కని ప్రశ్నే. మనం స్వాతంత్ర్యం ఎప్పుడు కోల్పోయాం?

ఒక దేశం స్వాతంత్ర్యం కోల్పోయే ప్రక్రియ, దాని ఆర్థిక స్వాతంత్ర్యం కోల్పోవటంతో మొదలవుతుంది.

వర్తకం మరియు వాణిజ్యం ప్రతి దేశపు ఆర్థిక రాబడిలో ఒక ప్రధాన పాత్ర పోషిస్తాయి. గతంలో ఈ వాణిజ్య అసమతుల్యత భారతదేశాన్ని విదేశీయులు పాలించడానికి దారితీసింది. అని చరిత్ర చెప్తోంది. ఏ దేశానికైనా ఆర్థిక స్వయం ప్రతిపత్తి చాల అవసరం.

ప్రపంచానికి ఈ రోజు అమెరికాలో ఒక కొత్త కోణం కనిపిస్తోంది. దేశీయప్రయోజన విధానాలు, వీసా పరిమితులు, "బి-అమెరికన్-బై అమెరికన్", "అమెరికా ఫస్ట్" లాంటి విధానాల ద్వారా స్వీయ ప్రయోజనాలను కాపాడుకోవటానికి ప్రయత్నిస్తోంది. పారిస్ పర్యావరణ మార్పువంటి అంతర్జాతీయ ఒప్పందాల నుండి బయటకు రావటం కూడా దీనిలో అంతర్భాగమే.

ఈనాడు ప్రపంచం ఒక చిత్రమైన సంక్షోభంలో ఉంది. బ్రెక్సిట్ తరువాత, ఐరోపా ఆర్థిక వ్యవస్థ విచ్ఛిన్నమైన తీరు, సాంకేతిక అభివృద్ధి లోని అసమతుల్యత, డొనాల్డ్ ట్రంప్ విజయం తరువాత చోటు చేసుకున్న కొత్త పరిణామాలవల్ల సర్వత్రా అభద్రతా భావం పెరిగింది. ఆర్థిక వ్యవస్థల విస్తరణ, సమైక్యతవల్ల పెరగని ఉపాధి అవకాశాలు "ఉపాధిరహిత వృద్ధి" ని గుర్తుచేస్తున్నాయి. అందువల్ల ఒకప్పుడు ప్రపంచీకరణ పాట పాడిన పెద్ద దేశాలు సైతం తిరిగి ద్వైపాక్షిక సంబంధాలకే ప్రాధాన్యతనివ్వడం ప్రారంభిస్తున్నాయి. ఒకప్పుడు

గ్లోబలైజేషన్ కన్నా తమ దేశ స్వప్రయోజనం ముఖ్యం అన్న చిన్న దేశాలను ఇవే పెద్ద దేశాలు తీవ్రంగా విమర్శించాయి. ఆయా దేశాల స్వదేశీ వస్తు రక్షణ విధానాన్ని ఎద్దేవా చేశాయి.

## స్వదేశీ వస్తు రక్షణ విధానం మంచిదికాదా?

మంచిదికాదని ఇప్పుడు ఎవరూ అనలేకపోతున్నారు. అమెరికా అనుసరిస్తున్న కొత్త ఇమ్మిగ్రేషన్ విధానాలు, వీసా పద్ధతులు ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. "బ్రెక్సిట్"వల్ల యూరోపియన్ యూనియన్ ఆర్థిక వ్యవస్థ విచ్చిన్నం తరువాత 'అభివృద్ధిచెందిన దేశాల్లో' అనుకున్నంత సానుకూల పరిణామాలు కనిపించలేదు. ఈ దేశాలు 'అస్తిత్వాన్ని' నిలుపుకునే ప్రయత్నంలో పడ్డాయి. ఇప్పటివరకూ అనుసరించిన విధానాలు అన్యాయపూరితమైనవని, మోసపూరితమైనవని తెలినా కొత్త ప్రపంచంవైపు అడుగులు వేయడానికి సిద్ధంకాలేకపోతున్నాయి.

ఒకప్పుడు స్వేచ్ఛావిపణి, ప్రపంచీకరణ అంటూ గొంతు చించుకున్న దేశాలకు ఇప్పుడు భారత్, ఇతర ఆసియా దేశాల ఆర్థిక ప్రగతి ఆందోళన కలిగిస్తోంది. "చైనా ధర (అతి తక్కువ ధర)" ఇప్పుడు భారతదేశంతో సహా పలు యూరప్ దేశాలకు అతిపెద్ద ముప్పుగా మారింది.

జూలై 24, 1991న డాక్టర్ మన్మోహన్ సింగ్ కేంద్ర బడ్జెట్ ద్వారా సరళీకరణ, స్వేచ్ఛావాణిజ్య విధానాలను ప్రకటించారు, తరువాత భారతదేశం ప్రపంచంలోని మిగిలిన ఆర్థికవ్యవస్థలతో సమైక్యం కావడం కోసం 1995 లో ప్రపంచవాణిజ్య సంస్థ (WTO)లో చేరింది. 11 డిసెంబరు 2001 నుండి చైనా చేరింది.

భారత్ లో ప్రపంచీకరణ 1991 లో మొదలయ్యింది. అనేక దశాబ్దాల సామ్యవాద మొద్దునిద్ర తరువాత భారత్ ఒక్కసారిగా ప్రపంచీకరణవైపు పరుగులుపెట్టింది. పెద్దగా పరిచయంలేని ఈ ప్రపంచీకరణ విధానం గురించి పార్లమెంటులోగానీ, ప్రజల మధ్యగానీ చర్చించకుండానే ఆర్థిక వ్యవస్థ తలుపుల్ని బార్లా తెరిచేసింది. అప్పటి పివి నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థికమంత్రిగా ఉన్న మన్మోహన్‌సింగ్ భారత్‌లో స్వేచ్ఛావిపణి, ఆర్థికవ్యవస్థ ప్రపంచీకరణల శిల్పిగా ప్రశంసలు అందుకున్నారు. 2016 లో భారతదేశంలో ఈ ప్రపంచీకరణ విధానం అమలు జరిగి 25 సంవత్సరాలు పూర్తి అయ్యాయి. కాబట్టి ఇప్పుడు దీనివల్ల కలిగిన అనుభవాలను విశ్లేషించుకోవచ్చును. 25 సంవత్సరాల





(1991-2016) ఈ కాలంలో - 1991-2016, ప్రణాళికా సంఘం, దీనినే ఈ మధ్యకాలంలో నీతి ఆయోగ్ అనే కొత్త వ్యవస్థ ద్వారా అనేక సంస్కరణలను భారతదేశం చేపట్టింది.

ఈ 25 సంవత్సరాల ప్రపంచీకరణ కాలంలో సాధించిన ఆర్థికాభివృద్ధిని అంచనా వేయడానికి ప్రమాణాలను కూడా మన్మోహన్ సింగ్ నిర్ణయించారు. 2004 జూన్ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత మొదటిసారి జాతిని ఉద్దేశించి మాట్లాడుతూ "ఆర్థికాభివృద్ధి అంటే ఉపాధి కల్పన, పేదరికం, ఆకలిదప్పుల నిర్మూలన, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడంతోపాటు పర్యావరణ పరిరక్షణ కూడా జరగాలి" అని అన్నారు. 1) ఉపాధి కల్పన 2) పేదరికం నిర్మూలన, 3) ప్రజల జీవన ప్రమాణంలో మెరుగుదల, 4) పర్యావరణ పరిరక్షణ వంటి విషయాల్లో సాధించిన ఫలితాలనుబట్టి ప్రపంచీకరణ విధానాల అమలులో మన దేశపు విజయం లేదా వైఫల్యాలను నిర్ణయించవచ్చును.

ప్రపంచ సమైక్య ఆర్థిక వ్యవస్థని, పాశ్చాత్యీకరణాన్ని గొప్పవన్న భావనతో అవలంబించిన 25 సంవత్సరాల తరువాత, భారత్‌కు ఇవే పాశ్చాత్య దేశాలు దేశీకరణ(డీ గ్లోబలైజేషన్), ప్రొటక్షనిజం (స్వదేశీ) అనే పాత మంత్రాలు వల్లె వేస్తూ దర్శనమివ్వసాగాయి. ఈ 25 సంవత్సరాల కాలంలో భారత్ పారిశ్రామిక, ఆర్థిక రంగాలలో పతనాన్ని చూడవలసి వచ్చింది.

రాష్ట్ర ఋషి మాననీయ దత్తోపంత్ ఠేంగ్డే జీ మార్గదర్శకత్వంలో స్థాపించబడిన స్వదేశీ జాగరణ్ మంచ్ - ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పతనాన్ని , చైనా ఆర్థిక దాడులను, ఎటువంటి పరిశీలనా చేయకుండా అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థకు తలుపులు తెరిస్తే ఎదురయ్యే దుష్పరిణామాలను ఎంతో ముందుగానే అంచనా వేసింది. అందుకే స్వాతంత్ర్యం వచ్చిన 50 సంవత్సరాల తరువాత కూడా స్వదేశీ విప్లవాన్ని, దాని ప్రాముఖ్యతని తిరిగి ప్రజలకు పరిచయం చేసిన మహనీయుడు ఠేంగ్డేజీయే.

## స్వదేశీ జాగరణ్ మంచ్ ఒక సంస్థకాదు, 'ఉద్యమం'

చారిత్రాత్మకంగా, ఇతర పెద్ద ఆర్థిక వ్యవస్థల కంటే ప్రపంచ ఆర్థిక సంక్షోభానికి భారత్ చాలా తక్కువగా ప్రభావితం అయ్యే దేశంగా పరిగణించబడింది. ఇది అమెరికా మరియు చైనా వంటి దేశాల కంటే ప్రపంచ ఆర్థికవ్యవస్థతో చాలా తక్కువగా విలీనం

చేయబడింది. పెరుగుతున్న “వాణిజ్య-స్థూలజాతీయోత్పత్తి నిష్పత్తి (ప్రపంచీకరణ యొక్క సూచిక) ప్రపంచ ఆర్థిక సంక్షోభానికి భారత్ పెద్దగా ప్రభావితం కాకపోవడానికి కారణం.

ప్రపంచ బ్యాంకు డేటా ఆధారంగా భారత్‌లో ఈ నిష్పత్తి 1995 లో ఇంచుమించు 20% అని 2015 లో 44% పైగా పెరిగిందని తెలుస్తోంది. ఇది అమెరికా, జపాన్ లేదా చైనాలకంటే ఎక్కువగా ఉంది. 1997 ఆసియా ఆర్థిక సంక్షోభం నుంచి భారతదేశం పాక్షికంగానే తప్పించుకోగలిగింది. అయితే, దేశీయ గిరాకీ, కొనుగోలు శక్తిని స్థానికంగా పెంచకపోతే, ఇది రాబోయే రోజుల్లో మరింత క్లిష్టమైన సవాలుగా మారుతుంది.

ఒకవైపు, భారతదేశం స్వేచ్ఛావర్తక, ఆర్థిక వ్యవస్థల వలన పతనాన్ని చూస్తోంటే, మరోవైపు చైనా ఆర్థికంగా, రాజకీయంగా సవాలు విసురుతోంది. రాజకీయంగా అరుణాచల్ ప్రదేశ్ ఇతర ఈశాన్య రాష్ట్రాల మీద తన సైనిక బలంతో దాడులు సాగిస్తోంది.

భారతీయ సాయుధ దళాలు మన సరిహద్దులను కాపాడుకుంటూ, భౌగోళికంగా చైనా నుంచి రక్షణ కల్పిస్తున్నాయి. ఆర్థిక మరియు దేశపు అంతర్గత భద్రతలను ప్రతి పౌరుడు వ్యక్తిగత స్థాయిలో తమ తమ బాధ్యతను నిర్వహించడం ద్వారా కాపాడుకోగలుగుతాము.

భారత్ స్వాతంత్ర్యం తరువాత అనేక అంతర్జాతీయ ఒప్పందాలపై సంతకాలు చేసింది. నైతిక, చట్టపరమైన బాధ్యతల వలన ఆయా ఒప్పందాలకు కట్టుబడి ఉంటుంది. అందుచేత దేశ ప్రయోజనాలకు, భద్రతకు వ్యతిరేకంగా దశాబ్దాలుగా ఉన్న ఇటువంటి ఒప్పందాలను ఒకేసారి రద్దు చేయటం సాధ్యం కాదు. కాబట్టి అలాంటి ఒప్పందాల వలన పొరుగుదేశాలు లబ్ది పొందకుండా, మన దేశం నష్ట పోకుండా చూసుకోవలసిన బాధ్యత సామాన్య పౌరులు అందరిమీదా ఉంది. ప్రభుత్వానికి చేయూతనిస్తూ కలసి కట్టుగా ఆ పని చేయాలి. కేవలం చైనా వస్తువుల దిగుమతి అడ్డుకోవడం,చైనా ఉత్పత్తులను బహిష్కరించడం / తొలగించడం, ఆర్థిక ఆక్రమణను తిరస్కరించడం, మన జాతీయ ప్రయోజనాలకు వ్యక్తిగత స్థాయి, సంస్థ స్థాయిలో చేకూర్చాలి. ప్రజాస్వామ్యం అంటే ప్రజల, ప్రజల చేత, ప్రజల కోసం ఏర్పాటు చేయబడిన వ్యవస్థ. దేశ భద్రతను కాపాడుకోవడానికి ప్రజలందరూ పూనుకుని చైనా వస్తువులను బహిష్కరించి ప్రభుత్వానికి చేయూతనివ్వాలి. తద్వారా ప్రభుత్వం వీలైనన్ని కఠిన నిర్ణయాలు తీసుకోగలుగుతుంది. దీనివల్ల కొన్ని కోట్లమంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుంది.





మార్కెట్ ఒడిదుడుకులను ఎదుర్కోవడానికి చైనా తన కరెన్సీ **‘యెన్’** ను ఆసరాగా తీసుకుంటోంది. పూర్తి స్థాయి మార్కెట్ మాంద్యానికి వ్యతిరేకంగా బీమా పాలసీగా “కరెన్సీ తారుమారు” (రోజువారీ కరెన్సీ ఫిక్సింగ్) విధానాన్ని పాటిస్తుంది. చైనా స్టాక్ మార్కెట్లో విపరీతమైన హెచ్చుతగ్గులు ఉండటం, ఊహించనంతగా కరెన్సీ విలువ తగ్గడం, ఆర్థిక కార్యకలాపాల్లో నిరంతర మందగమనం లాంటి విపరీత పరిస్థితులను గత రెండు దశాబ్దాల్లో చైనా ఎదుర్కొంటున్నా కూడా అధిక స్థాయి వృద్ధి స్థాయిలను కొనసాగించగలగడం చైనా సామర్థ్యం, కుతంత్రాల గురించి సందేహాలు కలిగిస్తోంది.




ఇనుము వేడిగా ఉన్నప్పుడే సమ్మెట దెబ్బవడాలి. భారతదేశం చైనా రాజకీయతంత్రాలను సమర్థవంతంగా తిప్పికొట్టానికి సమయం ఆసన్నమైంది. ఎందుకంటే చైనా ప్రస్తుతం తీవ్ర ఆర్థిక సంక్షోభానికి గురవటమే కాకుండా పొరుగు దేశాలనుంచి కూడా అనేక ఆర్థిక, రాజకీయ సవాళ్లను ఎదుర్కొంటోంది.

చైనా ఎదుర్కుంటున్న ఆర్థిక సమస్యల గురించి భారత్, ఇతర ప్రపంచదేశాల పత్రికలు విస్తృతమైన పరిశోధనలు చేసాయి. ఇండియాటుడే ఒక ప్రత్యేక ముఖచిత్ర కథనంలో భారత్ ఎలా ఈ ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడి లబ్ది పొందవచ్చో విశదీకరించింది. భారతీయులుగా మన కనీస బాధ్యత భారతీయ ఉత్పత్తులను మాత్రమే కొనుగోలు చేయడం, చైనా ఉత్పత్తులను బహిష్కరించడం. “దీపావళి” పండుగ సందర్భంగా సోషల్ మీడియా (“ట్విట్టర్, ఫేస్‌బుక్, వాట్సఅప్ ద్వారా)” “చైనా టపాకాయలు” బహిష్కరించాలని, భారతీయ టపాకాయలు (శివకాశి వంటి బ్రాండ్లు) మాత్రమే కొనాలని

కొంతకాలం ప్రచార ఉద్యమం జరిగింది. దీనివల్ల భారత ప్రభుత్వం చైనా టపాకాయల్ని నిషేధించింది కూడా. తమ టపాకాయలకు వ్యతిరేకంగా సాగుతున్న ప్రచారాన్ని అడ్డుకునేందుకు భారత ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని చైనా ప్రయత్నించినా ఫలితం సాధించలేకపోయింది.

భారత్ ఆర్థిక సార్వభౌమత్వాన్ని నిలుపుకునేందుకు ప్రయత్నించడం ఇటువంటి పరిస్థితులలో అత్యవసరం. అందుకని స్వదేశీ జాగరణ్ మంచ్ భారతదేశ ఆర్థిక స్వాతంత్ర్యానికి మార్గం సుగమం చేసే ఆర్థిక స్వేచ్ఛా ఉద్యమం కోసం, చైనా నుంచి వస్తున్న ఆర్థిక దాడిని ఎదుర్కోవటానికి "రాష్ట్రీయ స్వదేశీ రక్షా అభియాన్" పేరుతో దేశ ప్రజలందరికీ పిలుపునిస్తోంది.

ఈ ప్రయత్నం సఫలీకృతమవ్వాలంటే రాజకీయ పార్టీలు, సంఘాలు, వర్తక సంఘాలు, రైతులు, ఆర్థికవేత్తలు, విద్యావేత్తలు, విద్యార్థులు, కార్మిక సంస్థలు, సామాజిక , స్వచ్ఛంద సంస్థలు ఈ అవగాహన ప్రచారంలో పనిచేయడానికి ముందుకురావాలి. చైనా సాగిస్తున్న ఆర్థిక ఆక్రమణకు వ్యతిరేకంగా పనిచేయడానికి ఏకం కావాలి. మన రోజువారీ జీవితాలపై చైనా వస్తువుల దుష్ప్రభావాల గురించి ప్రజలలో అవగాహన పెంచటం ద్వారా ప్రచారం మొదలు పెట్టవచ్చు.




## భారతదేశం 27 దేశాలతో వాణిజ్య లోటును కలిగి ఉంది.

*India has a trade deficit with as many as 27 major countries, including China, Australia, Iraq and Iran, during the last three years. With these countries, India has trade deficit continuously during the last three years, commerce and industry minister* ***Ms.Nirmala Sitharaman*** *said in a written reply to the Lok Sabha. She said India generally runs a deficit with those countries from which high demand commodities are sourced. These include items like crude oil, gold, diamond and fertiliser. In 2015-16, India's trade deficit fell 14% to $118.4 billion. Other countries with which India has a trade gap include Indonesia, Korea, Germany, Canada, Taiwan, Russia and Ukraine. In a separate reply, she said India's exports have been adversely affected by recessionary trends across the globe, including in the EU and the US. India's agriculture exports during April-February 2016 worked out at $18.8 billion as against $18.7 billion in 2014-15, the minister said. –* **Source: The Times of India, May 10 2016**





## భారతదేశ అగ్ర వాణిజ్య భాగస్వాముల సింహావలోకనం :

India's largest trade partners with their total trade (sum of imports and exports) in millions of US dollars for financial year 2014–15 were as follows:

| Rank | Country | Exports | Imports | Total Trade | Trade Balance |
|---|---|---|---|---|---|
| 1 | China | 9,010.35 | 61,706.83 | 70,717.18 | -52,696.48 |
| 2 | United States | 40,335.82 | 21,781.39 | 62,117.21 | 18,554.43 |
| 3 | United Arab Emirates | 30,290.01 | 19,445.68 | 49,735.69 | 10,844.33 |
| 4 | Saudi Arabia | 6,394.23 | 20,321.33 | 26,715.56 | -13,927.1 |
| 5 | Switzerland | 977.17 | 19,299.49 | 20,276.66 | -18,322.32 |
| 6 | Germany | 7,092.89 | 12,068.37 | 20,325.20 | -5,250.52 |
| 7 | Hong Kong | 12,092.21 | 6,051.66 | 19,171.87 | 8,027.89 |
| 8 | Indonesia | 2,819.54 | 13,131.93 | 19,047.96 | -10,961.32 |
| 9 | South Korea | 3,522.64 | 13,047.12 | 18,132.06 | -8,926.16 |
| 10 | Malaysia | 3,706.86 | 9,083.83 | 16,934.29 | -5,301.19 |
| 11 | Singapore | 7,719.81 | 7,308.38 | 16,933.83 | 2,684.89 |
| 12 | Nigeria | 2,221.90 | 9,949.17 | 16,364.34 | -11,001.60 |
| 13 | Belgium | 5,027.61 | 8,256.06 | 16,325.39 | -5,286.46 |
| 14 | Qatar | 902.04 | 9,022.16 | 15,659.69 | -13,549.74 |
| 15 | Japan | 4,662.67 | 9,850.22 | 15,516.93 | -4,745.79 |
| 16 | Iraq | 1,004.39 | 10,837.58 | 15,076.96 | -13,418.34 |
| 17 | Kuwait | 1,247.51 | 4,969.69 | 14,580.85 | -12,183.06 |
| 18 | United Kingdom | 8,828.71 | 5,192.54 | 14,338.01 | 4,301.46 |
| 19 | Iran | 2,781.51 | 6,278.75 | 13,130.08 | -4,779.96 |
| 20 | Australia | 3,263.11 | 8,898.78 | 13,029.38 | -7,465.11 |
| 21 | Venezuela | 130.66 | 5,701.81 | 11,987.96 | -11,471.82 |
| 22 | South Africa | 3,588.74 | 5,948.42 | 11,724.12 | -3,401.54 |
| - | *Remaining Countries* | 126,781.49 | 104,918.63 | 231,698.36 | 21,862.85 |
| | **India's Total** | **262,290.13** | **381,006.63** | **758,301.08** | **-137,625.92** |

### Export partners

India exports approximately 7500 commodities to about 190 countries

| Rank | Country | Value (US$ billion) | Share of overall exports |
|---|---|---|---|
| 1 | United States | 40.4 | 15.3% |
| 2 | United Arab Emirates | 30.3 | 11.5% |
| 3 | Hong Kong | 12.2 | 4.6% |
| 4 | China | 9.5 | 3.6% |
| 5 | United Kingdom | 8.9 | 3.4% |
| 6 | Singapore | 7.8 | 3% |
| 7 | Germany | 7 | 2.7% |
| 8 | Saudi Arabia | 7 | 2.7% |
| 9 | Sri Lanka | 5.5 | 2.1% |
| 10 | Bangladesh | 5.5 | 2.1% |
| 11 | Vietnam | 5.3 | 2% |

### Import partners

India imports around 6000 commodities from 140 countries. India imported $390.7 billion

| Rank | Country | Value (US$ billion) | Share of overall imports |
|---|---|---|---|
| 1 | China | 61.5 | 15.8% |
| 2 | Saudi Arabia | 21.4 | 5.5% |
| 3 | Switzerland | 21.1 | 5.4% |
| 4 | United States | 20.5 | 5.2% |
| 5 | United Arab Emirates | 20.3 | 5.2% |
| 6 | Indonesia | 13.9 | 3.5% |
| 7 | South Korea | 13.1 | 3.4% |
| 8 | Germany | 11.8 | 3% |
| 9 | Iraq | 11.3 | 2.9% |
| 10 | Nigeria | 10.2 | 2.6% |
| 11 | Qatar | 9.7 | 2.5% |

## చైనా-భారత్ ల మధ్య వాణిజ్యం

దేశాల ఎగుమతులు దిగుమతుల కంటే ఎక్కువగా ఉంటే, ఆ ఆర్థిక పరిస్థితిని "అనుకూల వాణిజ్య సంతులనం" అని పిలుస్తారు ("ట్రేడ్ సర్‌ప్లస్"). మరోవైపు, దేశాల దిగుమతులు ఎగుమతుల కంటే ఎక్కువగా ఉంటే, అది "ప్రతికూల వాణిజ్య సంతులనం" (వాణిజ్య లోటు) అంటారు.

అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, చైనాతో భారతదేశ వాణిజ్య లోటు క్రమంగా పెరుగుతోంది. భారతదేశపు మొత్తం అంతర్జాతీయ వాణిజ్యంతో పోలిస్తే కేవలం చైనాతో మాత్రమే దాదాపు 50 శాతం వాణిజ్యం జరుగుతోంది. కేవలం ఒకే దేశంతో ఇంత వాణిజ్యం చాలా ప్రమాదకరమైన ఆర్థిక ఇబ్బందులకు దారితీసి, తద్వారా దేశ సార్వభౌమత్వానికి ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి వుంది.

| Year | USA Dollar ( = ₹ 64) | INR Rupee |
|---|---|---|
| **1990-91** | Started business with China (just 2 decades ago!) | |
| 2001-02 | $ 1 Billion | ₹ 6,400 Crore Rupees |
| 2012-13 | $ 39 Billion | ₹ 24,99,00 Crores Rupees |
| 2015-16 | $ 53 Billion | ₹ 33,96,00 Crores Rupees |

*Note: 1 Billion = 100 Crores (100, 00, 00,000)*

చైనాతో భారతదేశపు ఆర్థిక సంబంధాలు పురాతన కాలం నాటివి అయినప్పటికీ, ప్రపంచీకరణ తరువాత చైనాతో ద్వైపాక్షిక వాణిజ్యం 1991 లో మాత్రమే ప్రారంభమైంది. కొద్దికాలానికే అది బాగా విస్తరించింది. చైనా 2008 లో భారతదేశపు అతి పెద్ద వాణిజ్య భాగస్వామిగా అవతరించింది. కేవలం దశాబ్ద కాలంలో చైనా ఇలా అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఎలా మారిపోయింది?

చైనా నుండి దిగుమతి చేసుకున్న మూలధన వస్తువుల మొత్తం 150 బిలియన్ డాలర్ల వరకు ఉంది. భారతదేశం నుండి చైనాకు ఎగుమతులకంటే అక్కడ నుండి దిగుమతులు మూడురెట్లు ఎక్కువగా ఉన్నాయి. ఎలాంటి ఇబ్బందులు లేకండా చైనా వస్తువులు మన దేశంలో ప్రవేశించేట్లుగా యుపిఏ ప్రభుత్వం కస్టమ్స్, ఎక్సైజ్ సుంకం తగ్గించింది. అలాగే, ప్రస్తుత ఖాతా లోటు 339 బిలియన్ డాలర్లు. అంటే ఏమిటి? – భారత్ తన దేశాన్ని ఆర్థిక సంపదను ఇతర దేశాలకు కోల్పోయింది. భారతదేశపు ఇంతటి ఆర్థిక నష్టం నుండి ఎవరు లబ్ధి పొందారు? అమెరికా,ఇంగ్లండ్, జర్మనీ, ఫ్రాన్స్, జపాన్, రష్యా మొదలైనవి స్నేహపూర్వక దేశాలా? కానేకాదు. 2006 నుండి చైనా మిగిలిన దేశాలతో పోలిస్తే బాగా మన నుండి లాభం పొందింది.




ఉత్పాదక వస్తువులకు భారత్ చాలా మంచి మార్కెట్. ఒక రకంగా చెప్పాలంటే ఐరోపా మార్కెట్ మొత్తం కలసినా భారత్ కంటే తక్కువ. వందలకొద్దీ బిలియన్ డాలర్ల భారీ బిల్లులను పెంచడంతోపాటు, భారత్ తన సొంత ఇంటిలో తయారు చేసుకోగలిగిన అనేక మూలధన వస్తువుల ఖర్చు యుపిఎ కాంగ్రెస్ పాలనలో ఒక దశాబ్దంలో చైనా పాలయ్యింది. అందువలన యుపిఏ ప్రభుత్వం చైనాతో భారీ వాణిజ్య లోటుకు ప్రత్యక్షకారణమని చెప్పడం అతిశయోక్తికాదు.

### చైనా భారత్ కు ఎందుకు అతిపెద్ద ముప్పు?

చైనా ఒకవైపు స్నేహపూర్వక దేశంగా ప్రవర్తిస్తూనే , మరొకవైపు సైనికదళాల ద్వారా భౌతిక దురాక్రమణకు, వస్తువుల ద్వారా ఆర్థిక దురాక్రమణకు పాల్పడుతూనే





ఉంది. అంతేకాక, తీవ్రవాదం ద్వారా భారత్‌తో నిత్యం ప్రచ్ఛన్న యుద్ధానికి పాల్పడుతున్న మరో శత్రుదేశం పాకిస్తాన్‌తో స్నేహపూర్వక సంబంధాలను చైనా పెంచుకుంటోంది. వాస్తవానికి, 1949 లో చైనా ఒక కమ్యూనిస్ట్ దేశంగా మారినప్పటి నుండి ఎల్లప్పుడూ భారత్ కి శత్రు దేశంగానే ప్రవర్తించింది. నేరుగా పాకిస్థాన్‌కు మద్దతిస్తూ, మన దృష్టి మళ్లించటం కోసం రహస్యంగా ఆర్థిక దండయాత్ర ("విత్తీయ ఆక్రమణ") కొనసాగిస్తోంది.

గత 10 సంవత్సరాలుగా, అనేక సందర్భాల్లో చైనా ఐక్యరాజ్యసమితిలో తీవ్రవాద వ్యతిరేక తీర్మానాలను అడ్డుకుంది. యురేనియం వంటి అణు పదార్థాల సరఫరాదారు దేశాల సమూహం (ఎన్ఎస్‌జి) లోకి భారతదేశపు ప్రవేశాన్ని నిరోధించింది. భారతదేశంలోకి ప్రవహించే బ్రహ్మపుత్ర నీటి ప్రవాహాన్ని కూడా అడ్డుకుంది, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీరులో విస్తరణాత్మక వైఖరితో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను చురుకుగా కొనసాగించింది. అనేక సార్లు సరిహద్దు ఒప్పందాలను ఉల్లంఘించింది. నేటికీ ఉల్లఘిస్తూనే ఉంది.

### భారత్ చైనాల సరిహద్దు:

1947లో భారత, చైనాల మధ్య సరిహద్దు అసలు లేదు. ఇప్పుడు ఆ సరిహద్దు 3,488 కి.మీ లు ఉంది. వాస్తవాధీనరేఖ చైనా నియంత్రణలోని భూభాగాన్ని, భారత నియంత్రణలోని భూభాగాన్ని వేరుచేసే సరిహద్దు రేఖ. 1947లో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారతదేశం అక్సాయ్‌చిన్‌తో కలుపుకుని పడమర ప్రాంతంలో జాన్సన్ రేఖను సరిహద్దు రేఖగా గుర్తించింది. కానీ ఉత్తరాన ఉన్న భూభాగాన్ని తమదిగా భారత్ ప్రకటించుకోలేదు. జూలై 1, 1954న అప్పటి ప్రధాని నెహ్రూ అన్ని వైపులా సరిహద్దు రేఖల్ని స్పష్టంగా గుర్తించాలంటూ ఆదేశించారు. దీనితో జాన్సన్‌రేఖ స్పష్టంగా లేదని ప్రభుత్వ వర్గాలు ప్రకటించాయి.

వాణిజ్య మంత్రిత్వ శాఖ రికార్డుల ప్రకారం, చైనా, భారత్‌ల మధ్య వాణిజ్యం రూ. సుమారు 4.25 లక్షల కోట్లు. ఇదికాక అధికారిక లెక్కల్లోకి రానివి, ఇంకా మరి కొన్ని నకిలీ దిగుమతులు వెరసి నిజమైన ఎగుమతుల విలువ రూ. 6,00,000 కోట్లు. కానీ భారత్ నుంచి చైనాకు ఎగుమతులు కేవలం రూ. 60,000 కోట్లు! దిగుమతుల కంటే పది రెట్లు తక్కువ!!

ప్రస్తుతం, చైనా నుండి దిగుమతి బిల్లు చాలా ఎక్కువ. మనకు ఏ ఇతర దేశాల నుండి ఈ స్థాయి సరఫరా లేదు. తక్కువ నాణ్యత గల చైనా ఉత్పత్తులవల్ల చిన్న తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయి. దీనితో నిరుద్యోగం మరింత పెరిగింది.

చైనా ఉత్పత్తులను కొనడంవల్ల మనం వారి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాక, మన కరెన్సీ విలువను కూడా క్షీణింపచేసుకుంటున్నాం. ఇప్పటికైనా సమయం మించలేదు. ఇక ఆలస్యం చేయకూడదు. భారతీయులు మేలుకోవాలి. ఎప్పుడూ మనకు శత్రువుగా వ్యవహరించిన చైనాను బహిష్కరించాలి. ఆ దేశపు ఉత్పత్తుల్ని నిషేధించాలి. అలాకానప్పుడు మన ఆర్థిక,ఉపాధి రంగాలను పునరుద్ధరించలేము. ఇది చాలా ముఖ్యమైన, తీవ్రంగా పరిగణించవలసిన విషయం.

## చైనా ఆర్థిక దండయాత్ర:

భారత్‌పై చైనా సాగిస్తున్న సైనిక, వ్యూహాత్మక దాడి ప్రపంచానికంతటికీ తెలుసు. కానీ ఆ దేశం సాగిస్తున్న ఆర్థిక దురాక్రమణ దీనికంటే చాలా ప్రమాదకరమైనది.

1991 వరకు భారతదేశంలో సరళీకరణ విధానాలు ప్రారంభమయ్యేవరకు, చైనా, భారత్ ద్వైపాక్షిక వాణిజ్యం చాలా తక్కువగా ఉండేది, అందువలన ఏ విధమైన విపరీత పరిణామాలు జరగలేదు. అయితే గత 25 సంవత్సరాలలో, 2011 నాటికి చైనా అతిపెద్ద వ్యాపార భాగస్వామిగా మారింది. అంతేకాదు మన ఆర్థిక వ్యవస్థపై ఆధిపత్యం చెలాయించింది. ద్వైపాక్షిక వాణిజ్యం 1991 లో 265 మిలియన్ డాలర్లు ఉంటే 2016 నాటికి 70.73 బిలియన్ డాలర్లు దాటిపోయింది.

## పెరిగిన వాణిజ్య లోటు








దిగుమతి ఎగుమతుల మధ్య భేదాన్ని “వాణిజ్య లోటు” అంటారు. భారీ వాణిజ్య లోటు ఎదుర్కొంటున్న దేశం అంతర్జాతీయ మార్కెట్లో ఎక్స్ఛేంజ్ అధికారాలను కోల్పోతుంది. భారత్ చైనావల్ల వాణిజ్య సవాలును ఎదుర్కొంటోంది. మితిమీరి ఉన్న ఈ అధిక వాణిజ్య లోటు భారత్‌కు అత్యంత ఆందోళన కలిగించే విషయం.




India's trade deficit, 2005-16 and India's exports to and imports from China, 2005-15; Graphic courtesy: *The Times of India*, April 22, 2016

2001-02లో చైనాతో భారతదేశ వాణిజ్య లోటు కేవలం 100 కోట్ల డాలర్లు. 2015-16లో ఇది 5300 కోట్ల డాలర్లకు చేరుకుంది. దిగువ పట్టిక నుండి, యు.పి.ఎ. పాలనలో చైనాతో వాణిజ్యం ఎలా పెరిగిందో చూడవచ్చు.

2004-05 నుంచి 10 సంవత్సరాలలో లోటు 9 వందల కోట్ల డాలర్ల నుండి 3900 డాలర్లకు చేరుకుంది, అంటే నాలుగు రెట్లు పెరిగింది! ఈ కాలంలో, మొత్తం వాణిజ్య లోటు 20,400 కోట్ల డాలర్లు. (ట్రేడ్ మిగులు (ఎగుమతులు దిగుమతుల కంటే ఎక్కువ) ఉంటే, అప్పుడు దేశ సంపద పెరుగుతుందని భావిస్తారు. దానివల్ల వాణిజ్య లోటు తగ్గిపోతుంది).

| Year | Trade Deficit (in 100 Crore USD) | Year | Trade Deficit (in 100 Crore USD) |
|---|---|---|---|
| 2006-07 | 09 | 2010-11 | 28 |
| 2007-08 | 16 | 2011-12 | 39 |
| 2008-09 | 23 | 2012-13 | 39 |
| 2009-10 | 19 | 2013-14 | 31 |

యుపిఎ ప్రభుత్వ హయాములో 2006-2014 మధ్యకాలంలో దేశ సంపద 20,400 కోట్ల డాలర్లకు తగ్గింది. మరో మాటలో చెప్పాలంటే, మన ప్రధాన శత్రువు ఖజానాకు 20,400 కోట్ల డాలర్లు మనమే ధారపోశామన్నమాట. ఎన్డీయే పరిపాలన మొదటి సంవత్సరంలో(2014-15) వాణిజ్య లోటు 48 కోట్ల డాలర్లకు తగ్గింది.

## భారతీయ మార్కెట్ - చైనా వస్తువుల వరద

గత 10 సంవత్సరాలుగా భారతీయ మార్కెట్‌లోకి లభిస్తున్న చైనా వస్తువులు వరదలా వచ్చిపడుతున్నాయి. అతి తక్కువ ధరకు లభించే వస్తువులు మన మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి. ఇంత తక్కువ ధరనే ప్రపంచవ్యాప్తంగా "చైనా ధర" గా వ్యవహరిస్తున్నారు. అన్నిరకాల వస్తువులు, సేవలు మన ఇళ్ళలోకి చొచ్చుకుపోతున్నాయి. చివరికి దోమల మందుల అమ్మకాల్లో కూడా చైనాదే గుత్తాధిపత్యం అయిపోయిందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతుంది. అయితే ఈ చైనా వస్తువులు నాసిరకమైనవి. పర్యావరణానికి హానికలిగిస్తాయి కూడా. ఇళ్ళలో ఉపయోగించే బ్యాటరీ/టార్చ్, పెన్ పెన్సిల్, వంట సామానులు, ప్లాస్టిక్ బొమ్మలు ఇలా అన్నీ చైనా వస్తువులే. ఈ ఉత్పత్తుల్లో కొన్ని చొక్కా బటన్లు, బెల్టులు, ఫోటో ఫ్రేములు, కత్తులు, కత్తెరలు, గణపతి, బుద్ధ విగ్రహాలు నేపాల్ గుండా మన దేశంలోకి అక్రమ రవాణా చేయబడుతున్నాయి. ఈ చైనా మార్కెట్ ఫలితంగా, తమిళనాడులోని శివకాశి టపాకాయలు, ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్ తాళాలపరిశ్రమ, కటక్‌లోని చెన్నాపట్టణంలో బొమ్మలు , విగ్రహాల పరిశ్రమలు పూర్తిగా మూతపడ్డాయి. వీటిపై ఆధారపడిన అనేక వేల కుటుంబాలు వీధినపడ్డాయి. అంతేకాకుండా ఎలక్ట్రానిక్స్, విద్యుత్ పరికరాల తయారీ పరిశ్రమలు కూడా మూతపడుతున్నాయి.

చైనా వస్తువుల నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాలని కోర్టు ఆదేశించడంతో గుజరాత్‌తోపాటు అనేక ఇతర రాష్ట్రప్రభుత్వాలు రేజర్లు, నైలాన్ తాళ్ళు, ప్లాస్టిక్ గాలిపటాలు, వాటికి ఉపయోగించే 'చైనా మాంజా'(దారం) వంటి వస్తువుల్ని నిషేధించాయి.

చైనా ఉత్పత్తులు భారత ఆటోమొబైల్ రంగాన్ని కూడా ప్రభావితం చేస్తాయని భారత ఆటోమొబైల్ మ్యానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ (ఎటిఎంఎం) ఆందోళన వ్యక్తం చేసింది.చైనా వస్తువులపై భారీస్థాయిలో డంపింగ్ డ్యూటీ విధించాలని కోరింది.చైనా టైర్ల కారణంగా కేరళలో రబ్బరు పరిశ్రమ దారుణంగా దెబ్బతింటోంది.అలాగే స్టీల్ పైపుల తయారీ పరిశ్రమ కూడా భారీగా నష్టపోతోంది.





## 'ప్రపంచ వాణిజ్య సంస్థ'(WTO) మోసపూరిత విధానాలు

చైనా తన వస్తువుల్ని కనీసం కంటే తక్కువ స్థాయి ధరకే అమ్ముతోంది. అంటే నష్టానికి విక్రయిస్తోందన్నమాట! దీనినే ప్రపంచ వాణిజ్య సంస్థ భాషలో చెప్పాలంటే 'కుమ్మరించడం' అంటారు. ఒక కంపెనీ తమ ఉత్పత్తులను తమ దేశంలో విక్రయిస్తున్నదానికంటే తక్కువ ధరకు ఎగుమతి చేయడాన్ని (ఇతర మార్కెట్‌లలో) 'కుమ్మరించడం' అంటారు. దీనిని 'అన్యాయ, మోసపూరిత పోటీ' గా పరిగణిస్తారు.

చాలా దేశాల్లో ప్రభుత్వాలు ఈ 'కుమ్మరింపు'ను అడ్డుకుని, తమ స్థానిక పరిశ్రమలు, ఆర్థిక సార్వభౌమత్వాన్ని కాపాడుకునేందుకు చర్యలు తీసుకున్నాయి. భారత్‌లో కూడా అన్యాయపూరితమైన వాణిజ్య పద్ధతుల గురించి గుత్తాధిపత్యాల పరిమిత వర్తక కార్యకలాపాల చట్టం (ఎం.ఆర్.టి.పి),1969 స్పష్టం చేసింది. ఆ తరువాత ఈ చట్టం స్థానంలో పోటీ చట్టం, 2002 వచ్చింది. దీనిని కూడా 2007,2009,2011లలో సవరించారు.

అయితే 'కుమ్మరింపు'కు పాల్పడే కంపెనీల పద్ధతుల్ని ప్రశ్నించడానికి, వాటిపై రుసుమును విధించడానికి ప్రభుత్వాలకు అంత సులభం కాదు. ఎందుకంటే దీనికి సంబంధించి ప్రపంచ వాణిజ్య సంస్థ నిర్ణయించిన విధివిధానాలు చాలా సంక్లిష్టంగా, సుదీర్ఘంగా ఉన్నాయి. ఈ పద్ధతుల ప్రకారం మొదట 'కుమ్మరిస్తున్న' వస్తువులను ప్రయోగశాలలకు పంపి వాటిని పరీక్షించాలి. ఆ తరువాత ఆ వస్తువు తయారు చేయడానికి ఎంత ఖర్చవుతుందో వివరాలు సేకరించి, నిర్ధారించాలి. అలాగే ప్రపంచవాణిజ్య సంస్థ ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్నది స్పష్టం చేయలేదు. కేవలం ప్రభుత్వాలు 'కుమ్మరింపు' విషయంలో ఎలా వ్యవహరించాలి లేదా వ్యవహరించకూడదన్నది మాత్రమే చెపుతున్నాయి. ఒకరకంగా చెప్పాలంటే కుమ్మరింపుకు వ్యతిరేకంగా తీసుకునే చర్యల్ని నియంత్రిస్తుంది. అందుకనే వాణిజ్య సంస్థ విధానాన్ని 'కుమ్మరింపు వ్యతిరేక ఒప్పందం' అని అంటూఉంటారు. ఇక్కడ మూడు ప్రధాన విషయాలు ఉన్నాయి. అవి -

1. 'కుమ్మరింపు'కు వ్యతిరేకంగా తీసుకునే చర్యలు
2. సబ్సిడీలను తొలగించేందుకు పన్నులు
3. దిగుమతులను నియంత్రించడానికి అత్యవసర చర్యలు. స్థానిక పరిశ్రమలను 'పరిరక్షించుకోడానికి' చర్యలు

ఒక వస్తువును 'భారీగా కుమ్మరించారా' లేదా 'ఒక మాదిరిగా కుమ్మరించారా' అన్నది నిర్ణయించడానికి కొన్ని పద్ధతులు ఉన్నాయి. వస్తువు 'సాధారణ విలువ'ను

లెక్కకట్టడానికి వాణిజ్యసంస్థ ఒప్పందం మూడు పద్ధతులను సూచించింది. వాటిలో ప్రధానమైనది, ఒక వస్తువుకు ఎగుమతిదారు స్థానిక మార్కెట్‌లో ఉన్న విలువను బట్టి నిర్ధారించడం. కానీ ఈ పద్ధతిని అనుసరించడానికి వీలులేనప్పుడు మరి రెండు పద్ధతుల్ని సూచించింది. ఎగుమతిదారు మరో దేశంలో అదే వస్తువును విక్రయిస్తున్న ధర లేదా ఎగుమతిదారు వస్తు ఉత్పత్తి ఖర్చు, ఇతర ఖర్చులు, సాధారణ లాభం ఆధారంగా వస్తువు ధరను నిర్ణయించడం. అలాగే ఎగుమతి ధరను, సాధారణ ధరను పోల్చిచూడవచ్చని కూడా ఒప్పందం స్పష్టం చేసింది.

ఒక వస్తువును ఎంతమేరకు 'కుమ్మరిస్తున్నా'రన్నది నిర్ణయిస్తే సరిపోదు. అలా కుమ్మరించడంవల్ల దేశీయ పరిశ్రమలకు దెబ్బతగులుతోందని నిర్ధారణ అయినప్పుడే వస్తువుల దిగుమతిని ఆపే చర్యలు చేపట్టవచ్చును. కాబట్టి ఈ దిగుమతుల ప్రభావం ఏమిటన్నది వివరంగా పరిశీలించవలసి ఉంటుంది. ఈ పరిశీలనలో దిగుమతి అయిన వస్తువుల్ల దేశీయ పరిశ్రమకు దెబ్బతగులుతోందని నిర్ధారణ అయితే అప్పుడు ప్రభుత్వం విధించే అదనపు పన్నును తప్పించుకునేందుకు వస్తువులు ఎగుమతి చేసిన కంపెనీ వస్తువు ధరను పెంచుకోవచ్చును.

కుమ్మరింపుకు వ్యతిరేకంగా కేసుల్ని ప్రారంభించాలి, ఎలా విచారించాలి, సంబంధిత వర్గాలకు తమ వాదన వినిపించుకునేందుకు ఎలా అవకాశం కలిగించాలన్న విషయాలకు సుదీర్ఘమైన పద్ధతులు ఉన్నాయి.

కానీ ఈ పద్ధతులకు కట్టుబడి ఉండే ప్రభుత్వాలకు తమ దేశీయ పరిశ్రమల్ని రక్షించుకునేందుకు కొన్ని పరిమితులకు లోబడి చర్యలు తీసుకోవాల్సి వస్తుంది. నిజానికి ప్రజాస్వామ్య వ్యవస్థలో 'ప్రజలదే ప్రభుత్వం', ప్రజలే ఏ వస్తువుల్ని వాడాలి, వేటిని వాడకూడదన్నది నిర్ణయించుకోవాలి. ప్రజల నిర్ణయం ప్రకారమే ప్రభుత్వ చర్యలు కూడా ఉండాలి.

అమెరికా – చైనా వస్తువుల బెడద అమెరికాకు కూడా తప్పలేదు. ఇతర దేశాలు ఏవీ తయారుచేయలేని మొత్తంలో, తక్కువ ధరకు చైనా వస్తువుల్ని ఉత్పత్తి చేస్తోంది. అన్ని దేశాలు కోరుకున్నట్లే తక్కువ ధరకు వస్తువులు కొనుగోలు చేయాలని అమెరికా కూడా అనుకుంటుంది. అయితే చైనా ఇంత తక్కువ ధరకు వస్తువుల్ని ఎలా ఉత్పత్తి చేయగలుగుతోంది? అందుకు కారణాలు –

– 'ఏది ఏమైనా ఎగుమతి చేయాలి' అన్నది చైనా విధానం (అంటే నష్టాలకైనా సరే!)
– అతి తక్కువ స్థాయి జనజీవనంవల్ల కంపెనీలు తమ వద్ద పనిచేసే కార్మికులకు తక్కువ జీతాలు ఇస్తే సరిపోతుంది అని భావించడం.





– డాలర్‌తో పోలిస్తే యన్ (చైనా మారకద్రవ్యం) వినిమయ రేటు తక్కువగా ఉండేట్లు చూసుకోవడం.




చాలా అమెరికా కంపెనీలు చవక చైనా వస్తువులతో పోటీ పడలేక తిప్పలు పడుతున్నాయి. దీనితో అమెరికా ఉత్పాదక రంగంలో ఉద్యోగాలు మాయమైపోతున్నాయి. వీటిని కాపాడుకునేందుకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు చైనా వస్తువులపై అదనపు పన్నులు విధిస్తూ వస్తోంది. సారా బాంగిరోని అనే అమెరికా గృహిణి 'ఎ ఇయర్ విత్‌అవుట్ మేడ్ ఇన్ చైనా.. వన్ ఫామిలీస్ ట్రూ లైఫ్ అడ్వంచర్ ఇన్ ద గ్లోబల ఎకానమీ' అని ఒక పుస్తకం రాసింది. అమెరికాలో చైనా వస్తువులు సృష్టిస్తున్న గందరగోళాన్ని కళ్ళకు కట్టిస్తుంది ఈ పుస్తకం.

## చైనా వస్తువులు తెస్తున్న తంటా

నాసిరకమైన, చవకగా ఉన్న చైనా వస్తువులు చాలామందినే ఆకర్షిస్తుంటాయి. వీటి అమ్మకాలు రోజురోజుకి పెరిగిపోవడంవల్ల భారీ, మధ్యతరహా, చిన్నతరహా పరిశ్రమలు అనేకం మూతపడ్డాయి. అంతేకాదు భారతీయ మార్కెట్‌పై చైనా 'గుత్తాధిపత్యాన్ని' సాధించింది. అలా ఆధిపత్యం సాధించడంవల్ల వస్తువుల ధరను తనకు ఇష్టంవచ్చినట్లు మార్పుచేయగలిగిన స్థితికి చేరింది. ఇలా భారత్‌లో ఒకరంగం తరువాత మరొక రంగంలో స్థానిక పరిశ్రమలు మూతపడిపోతే ఆర్థిక వ్యవస్థ క్రమంగా బలహీనపడిపోతుంది. చైనాకు కావలసింది అదే!

చైనా ఇలా అతితక్కువ ధరకే వస్తువుల్ని విక్రయించడానికి మరోకారణం కూడా ఉంది. చైనా కమ్యూనిస్టు దేశం. అక్కడ ప్రజాస్వామ్యం లేదు. ప్రజలకు ఎలాంటి ప్రాథమిక హక్కులు లేవు. మీడియాకు 'స్వేచ్ఛ' అసలే లేదు. ప్రభుత్వం రైతులనుండి బలవంతంగా భూమిని లాక్కొని దానిని పరిశ్రమలకు అప్పచెపుతుంది. చైనాలో భూమిపై హక్కు తాత్కాలికం. రైతు కూలీలు, ఇతర కార్మికులకు ఎలాంటి హక్కులు ఉండవు. వెట్టిచాకిరి పనివారిలా వాళ్ళు తక్కువ జీతానికి రెట్టింపు పని చేయాల్సి ఉంటుంది. ఖైదీలు కూడా ఫ్యాక్టరీల్లో పనిచేయాల్సిందే. అలా తక్కువ వేతనాలు చెల్లించి ఎక్కువ పని చేయిస్తున్నారు. దీనితోపాటు పరిశ్రమలకు అతితక్కువ ధరకు విద్యుత్‌ను అందిస్తున్నారు. అంతేకాదు తమ మారకద్రవ్యం 'యన్' విలువ ఎప్పుడూ అతి తక్కువగా ఉండేట్లుగానే చైనా ప్రభుత్వం చూస్తుంది. ఇదే చైనా 'మారకద్రవ్య మతలబు'.

వీటితోపాటు ఏ అంతర్జాతీయ మార్కెట్‌లోనూ లేనంత తక్కువధర తమ వస్తువులకు ఉండేట్లు చూసేందుకు చైనా కమ్యూనిస్టు ప్రభుత్వం మరిన్ని గారడీలు చేస్తుంది. ఆ విధంగా ఉత్పత్తి చేసిన చవక, నాసిరకమైన వస్తువుల్ని ప్రపంచ మార్కెట్‌లో 'కుమ్మరిస్తోంది'.

వివిధ రంగాల్లో చైనా ఉత్పత్తుల వాటాను పరిశీలిస్తే–

| Products/ Product category | Percentage |
|---|---|
| Electronic Gadgets | 25% |
| Cotton yarn and readymade garment | 75% |
| Silk Yarn and Silk clothes (Reshmi) | 90% |
| Synthetic Yarn | 60% |
| Chemicals, Pharmaceutical drugs | 30% |
| Fertilizers | 60% |
| Porcelain and Ceramics | 66% |
| Computer components and peripherals | 33% |
| Steel | 25% |
| Electronic items | 65% |
| Cement | 10% |

## విలువా, పరిమాణమా?

చైనా నుండి విద్యుత్‌ఉత్పత్తి యంత్రాలు, టెలికమ్యూనికేషన్ టవర్‌లు, సౌరశక్తి ఫలకాలు మొదలైనవి పెద్ద ఎత్తున భారత్‌కు దిగుమతి అవుతున్నాయి. ఇవన్నీ అధిక రాబడి కలిగిన ఉత్పత్తులు. అదే భారత్ నుండి తోలు, పత్తి, ఇనుప ఖనిజం, ఇతర ఖనిజాలు మొదలైనవి చైనాకు ఎగుమతవుతున్నాయి. భారత్ నుండి ఎగుమతి అయ్యే పశుమాంసంలో 45% చైనాకే వెడుతోంది. ఇలా అధిక విలువ కలిగిన వస్తువుల్ని దిగుమతి





చేసుకుని తక్కువ విలువ కలిగిన వస్తువుల్ని ఎగుమతి చేయడంవల్ల భారత్‌కు వాణిజ్య లోటు ఏర్పడుతోంది. చైనా నుండి ముడిసరుకును మాత్రమేకాక వస్తువుల్ని కూడా దిగుమతి చేసుకోవడంవల్ల వాణిజ్యం పైనేకాకుండా దేశీయ మార్కెట్‌పైన కూడా ప్రతికూల ప్రభావం పడుతోంది.

ఇటీవల కొన్ని సంవత్సరాలలో ఎగుమతులు, దిగుమతుల వివరాలు ఇలా ఉన్నాయి–

| Year | Import | Export | Percent of India's Exports vis-à-vis Imports from China |
|---|---|---|---|
| | (In 100 Crores USD) | | |
| 2012-13 | 52 | 13 | 25 % |
| 2013-14 | 48 | 17 | 35 % |
| 2014-15 | 60 | 12 | 20 % |

2012–13లో దిగుమతులతో పోలిస్తే మనం 25% మాత్రమే ఎగుమతులు చేయగలిగాం. అదే 2013–14లో దిగుమతులకంటే 45% ఎక్కువగా ఎగుమతులు ఉన్నాయి. 2014–15లో మళ్ళీ ఎగుమతులు 25% పడిపోయాయి. దీనినిబట్టి మన ఎగుమతులు క్రమంగా తగ్గిపోతూ వచ్చాయని తెలుస్తోంది.

## ప్రత్యక్ష, పరోక్ష రంగాలు

పరోక్షరంగంపై ఎలాంటి పన్నులు లేవు. అలాగే ప్రభుత్వ అజమాయిషీ కూడా లేదు. పరోక్షరంగ కార్యకలాపాలను స్థూలజాతీయోత్పత్తి, స్థూల స్థానిక ఉత్పత్తిని లెక్కకట్టడంలో పరిగణలోకి తీసుకోరు. అయితే ఈ విభజనే సామ్రాజ్యవాద పద్ధతి అంటారు ప్రొ.ఆర్. స్వామినాథన్. పరోక్ష రంగం అధికార యంత్రాంగపు నియంత్రణకు బయట ఉంటుంది. దీనివల్ల ఈ రంగంలో ప్రభుత్వ నియమనిబంధనలు అమలు కావు. సాధారణంగా వ్యవసాయం పరోక్ష రంగంలోకి రాదు. అసలు ఈ పదం లాటిన్ అమెరికా దేశాల నుండి వచ్చింది. ఈ దేశాల్లో చాలా కార్యకలాపాలు ప్రభుత్వ ప్రమేయం, అదుపు లేకుండా సాగుతుంటాయి. అందుకే వీటికి ఆ పేరు వచ్చిందని స్వామినాథన్ వివరిస్తారు.

చైనా దాడి ప్రత్యక్ష, పరోక్ష రంగాలు రెండింటిపై జరుగుతోంది. పరోక్ష రంగమే 90% ఉపాధి కల్పిస్తున్నప్పటికీ ఈ రంగానికి తగిన ప్రాధాన్యత లభించడం లేదు.

చైనా, భారత్‌ల మధ్య ఉన్న వాణిజ్యపరమైన అసంతులనాన్ని సరిచేయడానికి ఒకసారి మన్మోహన్‌సింగ్ ప్రయత్నించారు. చైనా పర్యటనకు వెళ్ళినప్పుడు ఆయన భారత్ నుండి మందులు, ఐటి ఉత్పత్తులు, పశుమాంసం మొదలైనవి పెద్ద పరిమాణంలో దిగుమతి

చేసుకోవాలని కోరారు. కానీ చైనా నుండి సానుకూలమైన స్పందన రాలేదు. 2014 వరకూ పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదు. కానీ సెప్టెంబర్, 2014లో చైనా అధ్యక్షుడు గ్జీ జిన్‌పింగ్ భారత పర్యటనకు వచ్చినప్పుడు ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం చైనాతో 16 ఒప్పందాలు కుదుర్చుకుంది. వాటి ప్రకారం కింది రంగాల్లో చైనా పెట్టుబడులు పెట్టేందుకు అంగీకరించింది-

- భారతీయ రైల్వేల ఆధునీకరణ.
- గుజరాత్, మహారాష్ట్రల్లో పారిశ్రామిక కేంద్రాల ఏర్పాటు.
- భారతీయ మందులు, వ్యవసాయ ఉత్పత్తులకు చైనాలో ఎక్కువ అవకాశం కల్పించడం
- భారత్‌లో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టడం

చైనా, భారత్‌ల మధ్య వాణిజ్య అసంతులనాన్ని సరిచేసేందుకు ఇక్కడ భారీగా పెట్టుబడులు పెట్టేందుకు చైనాకు అవకాశం కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. కానీ ఈ నిర్ణయం మరింత ప్రమాదకరమైనదిగా కనిపిస్తోంది. పెట్టుబడులకు అవకాశం కల్పిస్తే ఆతరువాత లాభాలను పూర్తిగా తమ దేశానికి చైనా తరలించుకుపోదనే హామీ ఎక్కడా లేదు. దీనివల్ల దేశీయ పరిశ్రమలు పూర్తిగా నాశనమవుతాయి కూడా. భారత ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చైనా దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉంటుంది.

పెట్టుబడులు పెట్టేందుకు భారత్ అవకాశం ఇస్తున్నా చైనా మాత్రం ఎప్పుడూ అలాంటి అవకాశం భారత్‌కు ఇవ్వలేదు.

### చైనా దిగుమతులపైనే ఆధారపడుతున్న మన టెలికాం, మొబైల్ రంగం

టెలికాం రంగంలో వినియోగదారుల సంఖ్య ఇటీవలి కాలంలో బాగా పెరిగింది. ప్రపంచంలోనే భారత్ టెలికాం రంగంలో వినియోగదారుల సంఖ్యలో రెండవ స్థానంలోనూ, ఇంటర్‌నెట్ వినియోగదారుల సంఖ్యలో మూడవ స్థానంలో ఉంది.

మొబైల్ తయారీ రంగంలో దేశీయ కంపెనీలు చాలా వచ్చాయి. కానీ అవన్నీ 'స్క్రూడ్రైవర్ సాంకేతిక పరిజ్ఞానాని' కే పరిమితమయ్యాయని చెప్పాలి. అంటే బహుళజాతి కంపెనీలు తయారుచేసిన విడిభాగాలను తెచ్చి ఇక్కడ కూర్చడమన్నమాట. ఇలా ఎందుకు జరుగుతోంది? చాలా భాగాలు అమర్చిన ప్రధాన ప్యానల్‌ను దిగుమతి చేసుకునేందుకు పన్ను ఏమీ ఉండదు. కాబట్టి అలాంటి ప్యానల్‌ను తెప్పించుకుని, మిగిలిన భాగాల్ని అమర్చుకుంటే సరిపోతుంది. ఈ పద్ధతివల్ల చైనా నుండి పెద్దఎత్తున మొబైల్ ప్యానల్‌లు వచ్చిపడుతున్నాయి. నిజానికి మొబైల్ ఫోన్‌ల రంగంలో 'భారత్‌లో తయారీ' అనే నినాదం చైనాకే ఎక్కువ ఉపయోగపడుతోందన్నమాట!





అయితే ఇప్పుడిప్పుడే పరిస్థితి మారుతోంది. క్రమంగా భారత్‌లో మొబైల్ ప్యానల్‌ల తయారీ వేగం పుంజుకుంటోంది. రెండేళ్ళలో 40 తయారీ కేంద్రాలు, 30 విడిభాగాల ఉత్పత్తి కేంద్రాలు వచ్చాయి. ప్యానల్‌లను బయటనుండి దిగుమతి చేసుకునే ప్యానల్‌లపై 12శాతం పన్ను విధించాలన్న ప్రతిపాద వచ్చింది. దీనివల్ల వీటి దిగుమతి తగ్గుతుంది. 2014 సంవత్సరంలో మొబైల్ ఫోన్‌ల అమ్మకాలు 18బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఇందులో అమ్మకం పన్ను మొదలైనవి పక్కకు పెడితే వార్షిక లాభం కనీసం 12 బిలియన్ డాలర్లు ఉంటుంది.

మొబైల్ రంగంలో దేశీయ కంపెనీల విలువను పెంచడానికి ప్రభుత్వం బ్యాటరీలు, ఛార్జర్‌లు, హెడ్‌ఫోన్‌లు మొదలైనవాటిపై 12.5% దిగుమతి సుంకం విధించింది. అలాగే దిగుమతి చేసుకున్న మొబైళ్ళపై 10శాతం సుంకం విధించాలని నిర్ణయించింది. అయితే దీనికి సంబంధించి అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.

### పాకిస్థాన్ ప్రోత్సహిస్తున్న తీవ్రవాదానికి మద్దతునిస్తున్న చైనా

పాకిస్థాన్‌కు చెందిన జైష్ – ఇ – మహమ్మద్‌కు చెందిన మౌలానా మసూద్ అజర్, జకీర్ – ఉర్ – రహమాన్, సయ్యద్ సలాలుద్దీన్ మొదలైన తీవ్రవాదులవల్ల భారతదేశం ఎంతో నష్టపోయింది. 26/11 ముంబై దాడుల నుండి పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌లో ఇటీవల దాడుల వరకూ అన్నింటి వెనుక పాకిస్థాన్ ఉందని తేలింది. కానీ ఈ తీవ్రవాదులు, పాక్ ప్రోత్సాహిత తీవ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితిలో తీర్మానం ప్రవేశపెట్టడానికి భారత్ ఎప్పుడు ప్రయత్నించినా చైనా తప్పనిసరిగా దానికి అడ్డుపడుతుంది. తన వీటో అధికారాన్ని ఉపయోగిస్తుంది. దీనిద్వారా భారత్ పట్ల చైనాకు ఎంతటి వ్యతిరేక, ద్వేషభావం ఉందో అర్థం చేసుకోవచ్చు.

పాకిస్థాన్‌లో తిష్ఠవేసుకుని కూర్చున్న మౌలానా మసూద్ అజర్ అనే తీవ్రవాదికి వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితిలో తీర్మానం ప్రవేశపెట్టడానికి అమెరికా ప్రయత్నించినా చైనా ఇలాగే అడ్డుకుంది. ఒకపక్క తీవ్రవాద గ్రూపులను, వాటికి వత్తాసు పలుకుతున్న పాకిస్థాన్‌ను అంతర్జాతీయ వేదికలపై కాపాడుతున్న చైనా వాటిని అదుపుచేయడానికి మాత్రం ఏ ప్రయత్నం చేయడంలేదు. లష్కర్ – యే – తోయిబా, జమాత్ – ఉద్ – దవా మొదలైన తీవ్రవాద సంస్థలు చేస్తున్న చర్యలను పట్టించుకోవడంలేదు లేదా ఎవరైనా చర్యలు తీసుకునే ప్రయత్నం చేస్తుంటే అడ్డుకుంటోంది.

### పాక్ ఆక్రమిత జమ్మూకాశ్మీర్‌లో చైనా సైనిక విన్యాసాలు

1962 యుద్ధంలో చైనా 38,000 చ.కి.మీ భారత భూభాగాన్ని ఆక్రమించింది. పాకిస్థాన్ మరో 5,183 చ.కి.మీ భూభాగాన్ని చేజిక్కించుకుంది. ఇప్పుడు ఈ భూభాగం కూడా చైనా చేతిలోనే ఉంది. ఇది కాకుండా జమ్మూకాశ్మీర్ గిల్గిత్-బాల్టిస్థాన్ ప్రాంతంలో పాకిస్థాన్ 68,000 చ.కి.మీ ప్రాంతాన్ని ఆక్రమించుకుంది. ఇక్కడే ఇప్పుడు చైనా, పాకిస్థాన్‌లు కలిసి సంయుక్త ఆర్థిక నడవా (ఎకనమిక్ కారిడార్) ప్రారంభించాయి. పాకిస్థాన్‌తో కలిసి చైనా నిరంతరం భారత సరిహద్దుల్లోకి చొచ్చుకు వస్తూనే ఉంది.

### ఆర్థిక నడవా (ఎకనమిక్ కారిడార్)

చైనా-పాకిస్థాన్ ఆర్థిక నడవా (ఎకనమిక్ కారిడార్) కొన్ని మౌలిక సదుపాయాల ప్రాజెక్టులతో కూడుకున్నది. పాకిస్థాన్‌లో ఈ ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. ఈ కారిడార్ పాకిస్థాన్‌లో మౌలిక సదుపాయాల్ని అభివృద్ధి చేసి తద్వారా ఆ దేశపు ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చడం కోసమేనని చైనా అంటోంది. ఈ కారిడార్‌వల్ల పాకిస్థాన్‌కు అదనంగా 62బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయన్నది చైనా వాదన.

ఇదే కాకుండా చైనా 'వన్ బెల్ట్ వన్ రోడ్' పేరుమీద పాకిస్థాన్, శ్రీలంక, మాల్దీవులు, మయన్మార్, బంగ్లాదేశ్, నేపాల్‌లకు వాణిజ్యమార్గాలను ఏర్పరుచుకునేందుకు ఈ దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఒక్క భూటాన్‌తో తప్ప మిగిలిన అన్ని దక్షిణాసియా దేశాలన్నింటితో ఇలాంటి ఒప్పందాలు చైనా చేసుకుంది. రోడ్డు, సముద్ర మార్గాల ద్వారా వ్యాపార సంబంధాలను ఏర్పరచుకోవడం ఈ ఒప్పందం ప్రధాన ఉద్దేశ్యమని, దీనివల్ల ఆయా దేశాలు త్వరితగతిన అభివృద్ధి చెందుతాయని చైనా చెపుతున్నా నిజానికి దీని వెనుక చైనా చురుకైన, కుటిల ఆర్థిక దౌత్యనీతి కనిపిస్తోంది.

### బ్రహ్మపుత్ర నదీ ప్రవాహాన్ని అడ్డుకున్న చైనా

ఆసియాలోనే పెద్ద నదుల్లో బ్రహ్మపుత్ర ఒకటి. ఇది చైనా, భారత్, బంగ్లాదేశ్‌ల గుండా ప్రవహిస్తుంది. బ్రహ్మపుత్ర ఉపనది(యార్లుంగ్ జాంగ్‌బో) ప్రవాహాన్ని అడ్డుకుంటామంటూ చైనా అనేకసార్లు బెదిరించింది. ఐదు భారీ నీటి కాలువలను నిర్మించడం ద్వారా చైనా తన విద్యుత్ ఉత్పత్తిని పెంచుకోవడంతోపాటు భారత్‌కు వచ్చే బ్రహ్మపుత్రానది నీటిని అడ్డుకోవాలని ప్రయత్నిస్తోంది. ఉపనదిపై చైనా నిర్మించిన భారీ ఆనకట్ట మూలంగా అస్సాం రాష్ట్రం తరచు వరదలకు గురవుతోంది. టిబెట్‌లోని గ్యాకా వద్ద ఈ ఝూంగ్‌మూ ఆనకట్ట నిర్మించింది.





### అణు సరఫరాదారుల కూటమిలో భారత్ ప్రవేశాన్ని అడ్డుకుంటున్న చైనా

అనేక దేశాలు అణు సరఫరాదారుల కూటమి (NSG – న్యూక్లియర్ సప్లయర్స్ గ్రూప్) లో భారత్ ప్రవేశానికి మద్దతు పలుకుతుంటే చైనా మాత్రం మోకాలడ్డుతోంది. ఈ కూటమిలో ప్రవేశిస్తే భారతదేశానికి అణు రంగంలో అనేక ప్రయోజనాలను పొందే అవకాశం ఉంటుంది.

### ఐక్యరాజ్య సమితి భద్రతామండలి సభ్యత్వానికీ చైనా అడ్డుపుల్ల

1950లో చైనాకు ఐక్యరాజ్యసమితిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వాలంటూ పూర్తి మద్దతు తెలిపింది భారతదేశమే. ఆ విధంగా చైనాకు వీటో అధికారం రావడానికి కారణమైంది భారత్. కానీ ఇప్పుడు అదే వీటో అధికారాన్ని భారత ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉపయోగిస్తోంది చైనా. భద్రతామండలిలో భారత్‌కు సభ్యత్వం ఇవ్వాలని అనేక దేశాలు కోరుతుంటే దానికి అడ్డుపడుతోంది చైనా.

### భారత భూభాగంలోకి అక్రమంగా చొచ్చుకువస్తున్న చైనా

దురాక్రమణ వ్యూహాన్ని అనుసరించే చైనా ఏడాదికి కనీసం 300 నుండి 400 సార్లు భారత భూభాగంలోకి చొచ్చుకువచ్చే ప్రయత్నం చేసింది. ఆ విధంగా భారత్‌ను రాజకీయంగా, ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తోంది. అరుణాచల్‌ప్రదేశ్‌లో 90,000చ.కి.మీ భూభాగం తమదేనంటూ పదేపదే ఆక్రమణలకు పాల్పడుతోంది. దీనివల్ల ఆ రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడుతోంది. అరుణాచల్ ప్రదేశ్ తమదంటూ వాదించడమేకాక ఏకంగా తమ దేశ చిత్ర పటంల్లో కూడా ఆ భూభాగాన్ని తమదన్నట్లుగా చూపుతోంది. అంతేకాదు అరుణాచల్‌కు చెందిన ప్రజలు స్వేచ్ఛగా చైనాలోకి ప్రవేశించవచ్చుని, వారికి 'సరళ వీసా'లు జారీ చేస్తోంది. ఆవిధంగా అరుణాచల్ తమదని ప్రపంచానికి తెలియచెప్పాలని ప్రయత్నిస్తోంది. 2008 సంవత్సరంలో అప్పటి భారత ప్రధాని మన్మోహన్‌సింగ్ అరుణాచల్‌లో పర్యటించినప్పుడు చైనా తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసింది. అరుణాచల్‌ను భారత్ 'ఉదయ్‌సూరజ్ కీ ధరతీ'(ఉదయించే సూర్యుని భూమి) అని అభివర్ణించడాన్ని కూడా తప్పుపట్టింది. 21 మార్చ్, 2008న రాత్రి 2గంటల వేళ చైనాలో భారత రాయబారిని అనుపమారావును నిద్రలేపి మరీ తన అభ్యంతరాలు తెలిపింది. మన్మోహన్‌సింగ్ పర్యటన కొనసాగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కొనవలసి ఉంటుందని

హెచ్చరించింది. దీనితో భారత ప్రధాని తవాంగ్ జిల్లా నుండి తన పర్యటనను అర్ధాంతరంగా ముగించుకుని వెనక్కి తిరిగి వచ్చారు.

చైనా, భారత్‌ల మధ్య 4057 కి.మీల పొడవైన సరిహద్దు ఉంది. ఈ సరిహద్దు వెంబడి చైనా రోడ్లు, రైలుమార్గం నిర్మించింది. పూర్తిగా విద్యుదీకరించింది. సరిహద్దుకు దగ్గరలోనే అణు కేంద్రాన్ని కూడా స్థాపించింది. అంతేకాదు భారత్‌కంటే ఐదురెట్లు అధికంగా చైనా తన సైన్యంకోసం ఖర్చుపెడుతోంది. ఆ విధంగా సైనికబలాన్ని విస్తరించుకుంటోంది. పాకిస్థాన్, నేపాల్, మయన్మార్, బంగ్లాదేశ్, శ్రీలంకల్లో సైనిక స్థావరాలు ఏర్పరచుకున్న చైనా కొన్నింటిలో శ్రీలంక, బంగ్లాదేశ్ నౌకాశ్రయాల నిర్వహణ బాధ్యతల్ని కూడా చేపట్టింది.

### కైలాస్ మానస సరోవర్ యాత్రను అడ్డుకున్న చైనా

"భారత్ తన అత్యంత శక్తివంతమైన ఆయుధాన్ని (చైనాపై) ఉపయోగించాల్సిన సమయం ఆసన్నమైంది" అని అంటారు రక్షణ, భౌగోళిక వ్యూహ నిపుణుడు బ్రహ్మ



చెల్లాని. భారత్ ఎగుమతి చేస్తున్న ప్రతి 1 డాలర్ విలువైన వస్తువులకు సమానంగా చైనా నుండి 5 డాలర్ల వస్తువులు దిగుమతి చేసుకుంటోందని, ఆ విధంగా చైనా దుశ్చర్యలకు పాల్పడేందుకు అవసరమయ్యే సాధనసంపత్తిని కూర్చుకునే అవకాశం ఇస్తోందని బ్రహ్మ చెల్లాని హెచ్చరించారు. మీడియా ద్వారా కూడా చైనా తన దాడిని కొనసాగిస్తోందని,





అమెరికాతో సత్సంబంధాలు కలిగి ఉన్నప్పటికీ భారతదేశం తన సొంత శక్తితోనే చైనాను ఎదుర్కోవలసి వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. అందుకోసం భారతదేశం వెంటనే అణ్వాయుధాలను సిద్ధం చేసుకోవడంతోపాటు, సరిహద్దుల్లో సైనికబలాన్ని మరింత పెంచుకోవాలని సూచించారు. (హిందుస్థాన్ టైమ్స్, 30 జూన్, 2017).

### వ్యక్తిగతంగా, సామాజికంగా మన కర్తవ్యం ఏమిటి?

ప్రపంచీకరణ గురించి ఇప్పటికీ సమాధానం దొరకని ప్రశ్నలు చాలానే ఉన్నాయి. వాటిలో కొన్ని –

– ప్రపంచమంతటా ఒకే మారక ద్రవ్యం అమలులోకి వచ్చే అవకాశం సమీప భవిష్యత్తులో ఉందా?

– ఆధిపత్యం లేదా అసమంజసమైన పోటీకి బదులు 'సంతులన పోటీ' పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందా?

– ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO) పరిశీలనలో ఉన్న మేధోహక్కుల వివాదాలు, కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఇవి పరిష్కారమయ్యే అవకాశం ఉందా?

– స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు ఆచరణ యోగ్యం కాదా?

– నిజానికి ప్రపంచీకరణ లేదా స్వేచ్ఛావాణిజ్యమనేవి 'పోటీ' పై కాకుండా 'సహకారం' అనే భావనపై ఆధారపడినవి. కానీ ఆ సహకారం ఎక్కడైనా కనిపిస్తోందా? సహకారానికి నిజంగా అవకాశం ఉందా?

– నిపుణులైనవారికి వివిధ దేశాలకు స్వేచ్ఛగా వెళ్ళగలిగే అవకాశం ఉందా?

– మనం ప్రపంచీకరణ నుండి మళ్ళీ 'స్థానికీకరణ' వైపుకు సాగుతున్నామా?

ప్రపంచ పరిస్థితులు, పరిణామాలను మనం ఉపేక్షించలేం. ఆవిష్కారాలు, ఆలోచనల వినిమయం వంటి ఆదర్శాలు ఎన్ని ఉన్నా ప్రపంచంలో మేధోహక్కులు, వాటి కోసం పోరాటం సాగుతూనే ఉంది.

ప్రతి దేశం తన బలాలు, బలహీనతలు, అవకాశాలు, ప్రమాదాలను అంచనా వేసుకోగలగాలి. భారత్ వ్యవసాయాధారిత, ఉపాధికేంద్రిత ఉత్పత్తి వ్యవస్థను

రూపొందించుకోవాలి, అభివృద్ధి చేసుకోవాలి. అదే స్వదేశీ నమూనా. 'పెద్దఎత్తున ఉత్పత్తి' కాకుండా 'పేదల ద్వారా ఉత్పత్తి' అనేది మన విధానం కావాలి. అప్పుడు వారు కూడా అభివృద్ధి చెందుతారు. ప్రభుత్వం కూడా ఈ అంశాలను దృష్టిలో పెట్టుకుని అంతర్జాతీయ ఒప్పందాలను చేసుకోవాలి.

ఆర్థిక సార్వభౌమత్వాన్ని సాధించాలి, నిలబెట్టుకోవాలంటే అందుకు ప్రతి ఒక్కరు తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలి. అందుకనే స్వదేశీ జాగరణ్ మంచ్ దేశ ప్రజానీకానికి ఈ విధంగా విజ్ఞప్తి చేస్తోంది –

- చైనా వస్తువులు, సేవలను పూర్తిగా బహిష్కరించండి
- ఈ బహిష్కరణ కోసం అందరిలో అవగాహన కల్పించండి
- వ్యాపారులు చైనా వస్తు విక్రయాన్ని వదిలిపెట్టాలి
- చైనా వస్తువులు ఎంత నాసిరకమైనవి, చవకబారువో అందరికీ తెలియజేయాలి. (చైనా ప్లాస్టిక్ బియ్యం, కాన్సర్‌ను తెచ్చిపెట్టే ప్లాస్టిక్ బొమ్మలు మొదలైనవి)
- సామాజిక మాధ్యమం ద్వారా అవగాహన కలిగించాలి
- స్వదేశీ సురక్షా ఉద్యమంలో పాల్గొనాలి, ప్రతిఒక్కరిని చైతన్యపరచాలి.

**స్వదేశీని పాటిద్దాం....ఆర్థిక సార్వభౌమత్వాన్ని, స్వావలంబనను కాపాడుకుందాం....**

**భారత్ మాతాకీ జయ్**